Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 143 | శుక్రవారం 31 అక్టోబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50




సప్తవర్ణ శోభితం

## తిరుమల శ్రీవారి పుష్పయాగం


IRS PUBLICATIONS

irspublications12@gmail.com


# ఆ'బాట' మానరా..!

# మొద్దు నిద్ర వీడరా..!?







- ❖ 'వాణిజ్య' శాఖలో అవినీతి ఊట..
- ❖ అక్రమార్కులదే ఇష్టారాజ్యం..
- ❖ 'అటెండర్లే' మెయిన్ ఏజెంట్లు..
- ❖ తూతూ మంత్రంగా రెయిడ్లు..
- ❖ 'ఆర్టీఏ' అంటే ఆమడ దూరం..
- ❖ ప్రధాని సభ రోజే 'ఏసీబీ' వల..
- ❖ దిద్దుబాటుతోనే 'ప్రతిష్ఠ' సర్దుబాటు..

**గత కొంత కాలంగా అవినీతి.. అక్రమాలకు, చిరునామాగా చలామణి అవుతున్న.. వాణిజ్య పన్నుల శాఖ., అపవాదుల ఊబినుంచి ఇకనైనా బయటపడే ప్రయత్నాలు చేయడం లేదు. పన్నుల ఎగవేతను, ఆదాయ వనరుగా మలుచుకొన్న అక్రమార్కుల ఆగడాలు, రోజురోజుకు శృతి మించుతున్నా.. అధికార గణం మొద్దు నిదుర వీడటం లేదు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్న అవినీతి పరులకు, కొమ్ముకాస్తున్న అదృశ్య హస్తాలను కొంతైనా గుర్తించడం లేదు. ఎగనామం పెడుతున్న వారిని కనిపెట్టాల్సిన శాఖలో, కనిపించని దొంగలు కళ్లముందు కదులుతున్నా.. దాగుడుమూతలు వీడటం లేదు. అక్రమార్కులకు 'కొరడా' వాతలు పెట్టాల్సి ఉన్నా.. కంటి తుడుపు చర్యలతో జోలపాడుతోంది. గట్టి చర్యలతో కట్టడి చేయకుండా., ఉత్తుత్తి ., సర్దుబాట్లతో కాలం వెళ్లదీస్తోంది.**

**సూర్య వాస్తవం, ఏపీ ప్రత్యేక ప్రతినిధి:** గత దశాబ్దంగా జీఎస్టీ పేరుతో.. ఏడాపెడా వాతలు పెడుతున్న కేంద్ర సర్కారు, ఇటీవల 2.0 పేరుతో సంస్కరణలు తెచ్చి దేశ ప్రజలకు కొంత ఉపశమనం కల్గించింది. పన్నుల్లో పారదర్శకత, వినియోగదారులకు ఊరట నిచ్చేందుకు.. 5,-18 శాతం స్లాబుల్లో సడలింపు నిచ్చింది. అత్యావసరాలకు మాత్రమే వర్తించే ఈ రాయితీని, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు సెప్టెంబర్ 25 నుంచి.. వంద రోజుల పాటు, దేశ వ్యాప్తంగా జీఎస్‌టీ ఉత్సవ్ నిర్వహణకు పూనుకుంది. ఆమేరకు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, రాష్ట్రంలో జీఎస్టీ ఉత్సవ్ విస్తృత ప్రచారానికి.. 15 కోట్ల బడ్జెట్ కేటాయించింది. రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఉత్సవ్‌ను ప్రతిష్ఠాత్మకంగా భావించి, అక్టోబర్ 16న కర్నూలో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు.

**ప్రధాని సభరోజే మసక బారిన ప్రతిష్ఠ:**

సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్రమోడీ ముఖ్యఅతిథిగా హాజరైన తొలి జీఎస్టీ సభ ఇక్కడిదే. ఒక వైపు ప్రధాని సభ కర్నూలులో కొనసాగు తుండగానే.. మరో వైపు రాష్ట్రం యావత్తు సిగ్గుపడేలా.,వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి ఏసీబీ ఉచ్చుకు చిక్కారు. పన్నుల వసూళ్ల బాధ్యతతో నిమిత్తం లేని, ఓ అటెండర్ స్థాయి ఉద్యోగి బరితెగింపునకు.. ఆ శాఖ యావత్తు విస్తు పోయింది. పాతబస్తీలోని ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ ఓనర్‌నుంచి రూ. 16 వేలు లంచం పుచ్చుకుంటూ ఆయన ఏసీబీకి దొరికిపోయారు. వాస్తవానికి సీటీవో స్థాయి అధికారి తనిఖీలు చేపట్టాలన్నా.. డివిజన్ స్థాయి సంయుక్త కమిషనర్ అనుమతి తప్పనిసరి. అర్హతలకు మించిన అంటెండర్ స్థాయి దుస్సాహసానికి ఆపై స్థాయి అధికారుల వత్తాసు ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి.

- మిగతా 2లో..



ముజఫర్‌పూర్, చాప్రా ర్యాలీల్లో

## పాల్గొననున్న మోడీ

**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెలలో రెండు దశల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం కూడా ఊపందుకుంది. ఎన్‌డిఎ కూటమి, మహాగట్బంధన్ (ఇండియా బ్లాక్) నేతలు హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. నేడు ఎన్‌డిఎ కూటమి తరపున ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. నేడు ఆయన ముజఫర్, ఛప్రాలో జరగనున్న ఎన్నికల ర్యాలీల్లో పాల్గొననున్నారు. బహిరంగ సభల్లోనూ ప్రసంగించనున్నారు. కాగా, గురువారం ఉదయం 11 గంటలకు ముజఫర్‌నగర్, 12.45కి ఛప్రాలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొనన్నుట్లు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. బీహార్ సోదర, సోదరీమణులు అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని అందిస్తారని నమ్ముతున్నట్లు మోడీ ఎక్స్ పోస్టులో తెలిపారు.

ట్రంప్‌కి ఎదురుపడే ధైర్యం

## ప్రధానికి లేదు



**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎదురుపడే ధైర్యం ప్రధాని మోడీకి లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన నలందలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన వల్లే భారత్-పాకిస్తాన్‌ల మధ్య వివాదం ఆగిపోయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చాలాసార్లు చెప్పుకున్నా.. ప్రధాని మోడీకి ఆయనకు ఎదురుపడే ధైర్యం లేదని అన్నారు. బీహార్ ఇప్పుడు పేపర్ లీకేజీలు, అధ్వాన్నమైన ఆరోగ్య సదుపాయాలకు పర్యాయపదంగా మారిందని అన్నారు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# నష్టం రూ.5,265 కోట్లు..

- మొంథా నష్టంపై ప్రాధమిక అంచనా
- విలేకరుల సమావేశంలో సిఎం చంద్రబాబు



**అమరావతి, సూర్య వాస్తవం:** మొంథా తుపాను వల్ల రాష్ట్రానికి 5,265 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతికతను వినియోగించి ప్రాధమిక అంచనాలు రూపొందించినట్లు ఆయన చెప్పారు. నష్టాన్ని కూడా టెక్నాలజీ సాయంతో తగ్గించామన్నారు. వ్యవసాయ పంటలకు రూ.829 కోట్లు, ఉద్యాన పంటలకు రూ.39 కోట్లు, సెరీకల్చర్‌కు రూ.65, ఆక్వారంగంలో రూ.1,270 కోట్లు, ఆర్ అండ్ బికి రూ.2,079 కోట్లు, మున్సిపల్ శాఖలో రూ.109 కోట్లు, వాటర్ రిసోర్స్‌లో రూ.207 కోట్లు, పంచాయతీరాజ్‌లో రూ.8 కోట్లు, విద్యుత్‌శాఖలో

- మిగతా 2లో..



# నష్టం రూ.5,265 కోట్లు..

రూ.16 కోట్లు నష్టం జరిగినట్లు తెలిపారు. పశుసంవర్ధకశాఖలో రూ.71 లక్షలు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయని, త్వరలోనే పూర్తిస్థాయి నష్టం అంచనాలు తయారుచేసి కేంద్రానికి పంపిస్తామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశామని, అత్యంత కచ్చితత్వంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు హెచ్చరికలు చేరవేయడం ద్వారా నష్టాన్ని తగ్గించగలి గామని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలూ సమన్వ యంతో పనిచేశాయని చెప్పారు. మొదటిరోజునే పరిస్థితులు చాలా వరకూ చక్కదిద్దినట్లు సిఎం తెలిపారు. తుపాన్లు, వర్షాలను ఆపలేమని, ముందస్తు జాగ్రత్తల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలను తగ్గిం చామని చెప్పారు. తుపాను ప్రభావం వల్ల ఎక్కడెక్కడ నదుల్లో ప్రవాహాలు ఉంటాయనే అంశంపై అధికారులకు సూచనలు చేశామని తెలిపారు.

**ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేందుకు మాన్యువల్**

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు మొంథా తుపాను సమయంలో చేపట్టిన చర్యలను ఒక మాన్యువల్‌గా రూపొందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. టెక్నాలజీ వినియోగం ప్రజల కోసమేనని అన్నారు. ప్రజాప్రతినిధులు, అన్నిస్థాయిల్లో ఉద్యోగులు, సిబ్బంది సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు. ఆర్‌టిజిఎస్ నుండి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి ఆదేశాలు జారీచేశారన్నారు. గతంలో అన్నమయ్య ప్రాజెక్టు, గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు.

**వైసిపి ఫేక్ ప్రచారం**

టెక్నాలజీని ఉపయోగించి నష్టం నివారించగలిగామని, దాన్ని కూడా తట్టుకోలేక వైసిపికి చెందిన కొంతమంది ఫేక్ మనుషులు ఫేక్ ప్రచారాలు చేశారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పోస్టులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్లు ఉందని తెలిపారు.

**37 కరువు మండలాలు**

తుపాను వల్ల విశాఖ నుండి నెల్లూరు వరకూ భారీ వర్షాలు కురిసినా రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడలేదని సిఎం అన్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో 37 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా

# జస్టిస్ సూర్యకాంత్ నియామకం

### - 24న ప్రమాణస్వీకారం



**న్యూఢిల్లీ , సూర్య వాస్తవం:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా (సిజెఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రకటించారు. 'భారత రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను వినియోగించుకుని నవంబర్ 24, 2025 నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించడానికి రాష్ట్రపతి సంతోషంగా ఉన్నారు' అని మంత్రి గురువారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అని కూడా పోస్టు చేశారు. ప్రస్తుత సిజెఐ జస్టిస్ గవారు ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్నా రు. 24న జస్టిస్ సూర్యకాంత్ 53వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ పదవిలో ఫిబ్రవరి 9, 2027 వరకూ అంటే సుమారు 15 నెలలు పాటు, తనకు 65 ఏళ్ల వయసు వరకూ జస్టిస్ సూర్యకాంత్ సిజెఐగా కొనసాగుతారు. హర్యానాలోని హిస్సార్ పెట్వార్‌లో 1962, ఫిబ్రవరి 10న జస్టిస్ కాంత్ జన్మించారు. రోహ్తక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో న్యాయ పట్టా పొందారు. హిసార్‌లోని జిల్లా కోర్టులో న్యాయవాది వృత్తిని ప్రారంభించారు. 1985లోనే చండీగడ్‌లోని పంజాబ్-హర్యానా హైకోర్టుకు మారారు. రాజ్యాంగం, సర్వీసెస్, సివిల్‌కు సంబంధించిన కేసుల్లో ప్రత్యేకత సాధించారు. 2000, జులైలో హర్యానాకు అతి పిన్న వయస్కుడైన అడ్వకేట్ జనరల్‌గా నియమితుల య్యారు. 2004, జనవరి 9న పంజాబ్- హర్యానా హైకోర్టు శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందే వరకూ అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. 2018 అక్టోబర్ 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు సిజెగా నియమితుల య్యారు. సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా 2019, మే 24న నియమితులయ్యారు. బీహార్‌లో ఎస్‌ఐఆర్ పారదర్శకంగా ఉండాలని, తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయాలనే తీర్పునిచ్చిన ధర్మాసనంలో ఉన్నారు.

## ఆ..'బాట'..మానరా..!

# మొద్దు నిదుర వీడరా..!?

(మొదటిపేజీ తరువాయి)

**అక్రమ వసూళ్లలో అటెండర్లే ఏజెంట్లు:-** క్రమ వసూళ్లలో.. పై వాళ్లకు వాటాలు ఉండటం వల్లే., చిరుద్యోగి ఇష్టారాజ్యానికి అవకాశం చిక్కిందనేది బహిరంగ రహస్యమే. సదరు ఉద్యోగి ఇదే తరహా ప్రవర్తనతో 2017లో తొలిసారి సస్పెన్షన్‌కు గురికాగా, పై వాళ్ల ఆశీస్సులే ఆదుకున్నాయనే విమర్శలూ లేక పోలేదు. శాఖాపరమైన అనుమతులతో నిమిత్తం లేకుండా.. అతను., ఏటా రెండు మార్లు విదేశాలకు దర్జాగా వెళ్లిరావడంలో.. అధికార గణం అండదండలు ఏపాటివో ఊహించవచ్చు. ఇదే బాటను ఆ శాఖలోని ఇంకొందరు ఎంచుకొని..అంతా తామై వ్యవహరిస్తున్నా.. ఆపై అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఆ శాఖ ఔనత్యాన్ని ఆశించే కొందరికి మింగుడు పడటం లేదు. రాష్ట్ర నికరాదాయానికి వాస్తవ వనరుగా ఉండాల్సిన వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికార గణం తనవంతు కర్తవ్య నిర్వహణలో విఫలమౌతుందనే విమర్శలు తరుచూ వినవస్తున్నాయి. జీఎస్టీ ఆదా యాన్ని కూడకట్టే తతంగ మంతా ఓ ప్రహసనంగా సాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి.



**తూతూ మంత్రంగా జీఎస్టీ రెయిడ్లు:-**

ఉన్నతాధికారుల ప్రసన్నం కొరకే ఆశాఖలో.. అడపా దడపా తనిఖీలు, తూతూ మంత్రంగా సాగుతాయనే విమర్శలూ లేక పోలేదు. నోటీసులు ఇచ్చినట్లే ఇచ్చి.. ఆపై వ్యవహారమంతా గప్‌చుప్‌గా సాగాటం కూడా అనేక అనుమానాలకు ఆస్కారం కల్గిస్తుంది. ఇటీవల ఓ రేంజి పరిధిలో రూ. 500 కోట్ల పన్నుల వసూళ్లకు నోటీసులు జారీ చేసినా.. సున్నా వసూళ్ళే వెక్కిరించిన సందర్భం, అందుకు ఒక ఉదాహరణ మాత్రమే. నోటీసుల హడవుడి అనంతరం, సర్దుబాటు ప్రక్రియలో కిందిస్థాయి ఉద్యోగులే కీలకపాత్ర పోషిస్తారనే అపవాదు.. చాలాకాలంగా ఆ శాఖలో పాతుకొని ఉంది. రెయిడ్ల సందర్భంగా దాడుల్లో భాగంగా, కట్టలు కట్టలుగా డాక్యుమెంట్లు,రసీదులు సీజ్ చేసినప్పటికీ.. ఆ తదుపరి ప్రక్రియ గురించి ఏమాత్రం ఊసు ఉండదు. ఇటీవల విజయవాడలోని గవర్నర్‌పేటలో అల్యూమినియం హోల్‌సేల్ దుకాణంపై జరిగిన రెయిడ్ అందుకు తాజా ఉదాహరణగా భావించవచ్చు. సుమారు పది బృందాలు ఏకకాలంలో దాడులు జరిపి 15పైగా అట్టపెట్టెల్లో డాక్యుమెంట్లు తరలించాయి. జీఎస్టీ ఎగవేతలపై మెరుపు దాడులనే ప్రచారం మీడియాలో హోరెత్తింది. ఆపై శాఖాపరమైన చర్యల గురించి తగు స్పష్టత నేటికి లేదు.

**ఇన్ఫార్మర్ల వ్యవస్థకు ఎసరు:** దాడులు ఎక్కడ జరిగినా.. ఎప్పుడు జరిగినా.. వాటి ఊసులు అంతుచిక్కని వ్యవహారంగానే మిగిలిపోవడం ఆ శాఖలో పరిపాటే. ఎగవేత దార్ల కట్టడికి రహస్య సమాచార సేకరణ ఉన్నతాధికారుల పరిధిలోని అంశం. అందుకు ఏటా అనేక కోట్ల రూపాయల శాఖాపరమైన బడ్జెట్ కేటాయింపు ఉంటుంది. రహస్య సమాచారం ఇచ్చే ఏజెంట్లకు నగదు ప్రోత్సాహకం ఉంటుంది. ఏజెంట్ల ఖర్చు,బడ్జెట్ వినిమయం ఆఫీసు రికార్డుల్లో కానవస్తుందే కాని.. వాస్తవానికి ఏజెంట్లు ఎవరు.. ఆ సమాచారం వల్ల జరిగిన లబ్ధి..ఆపై కలిగిన ప్రయోజనాలకు సంబంధించిన సమాచారం ఇసుమంతైనా అందుబాటులో ఉండదు.

**ఆర్టీఏ సమాచారం..ఆమడ దూరం:** సమాచార చట్టాన్ని అనుసరించి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు వచ్చినా.. బుట్ట దాఖాలు కావడం మినహా పెద్దగా ఫలితం కానరాదు. శాఖా పరమైన సామగ్రి,కంప్యూటర్లు,ల్యాప్ టాప్‌లు ఇతరత్రా అత్యవసరాలు కొనగోలు చేసినట్లు లెక్కలు చెపుతున్నా.. వాటి విషయమై పారదర్శ కత కానరాదు. కోట్లల్లో ఆఫీసు వస్తువులు కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపినా.. ఆర్టీఏ చట్టాన్ని అనుసరించి వచ్చే ఫిర్యాదులకు ఏ మాత్రం స్పందన ఉండదు. అక్రమార్జన పరిధిలోకి వచ్చే అధికారులపై , సమాచారం నిమిత్తం.. ఆర్టీఏ అప్పిలేట్‌కు ఫిర్యాదు చేసినా.. డొంకతిరుగుడు జవాబులే దరఖాస్తు దారులకు దక్కుతాయి. ప్రభుత్వ కార్యకాలాపాల్లో పారదర్శక పాలన అని ఆర్టీఏ చట్టం చెపుతుంది. రక్షణ శాఖకు సంబంధించిన గోప్యతా వ్యవహారాలు మినహా, దాదాపు ప్రభుత్వ శాఖలన్నీ ఆర్టీఏ చట్టం పరిధిలోకి వస్తాయి. ప్రత్యేకించి వాణిజ్య పన్నుల శాఖలో ఆర్టీఏ సమాచారంపై జవాబూదారీ తనం అంతంత మాత్రంగా..అంటీ ముట్టనట్లుగా ఉంటుంది.

**నవ్యాంధ్ర ప్రగతికి జీఎస్టీ వరం:**

ఉమ్మడి రాష్ట్ర అశాస్త్రీయ విభజన.. అనేక సవాళ్లను మిగిల్చింది. అన్నీ విధాల కుదుట పడటానికి నవ్యాంధ్ర రాష్ట్రం, ఇన్నేళ్లయినా అష్టకష్టాలు పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి , అహర్నిశలూ శ్రమిస్తోంది. రాజధాని ప్రాంత పరిసర నగరాలు గుంటూరు,విజయవాడతో పాటు విశాఖపట్నం, కాకినాడ,రాజమండ్రి,నెల్లూరు, కర్నూలు,కడప వంటి మహానగరాలు, రాష్ట్రంలో పేరెన్నికగన్న అనేక పట్టణాల్లో అనేకానేక దుకాణాలు, వ్యాపార,వాణిజ్య వవహారాలు అనునిత్యం జోరుగా జరుగుతుంటాయి. నిత్యం మొత్తం మీద రోజూ నమోదయ్యే వ్యాపార లావాదేవీల్లో .. తగు మేరకు నిర్దేశిత లక్ష్యం ప్రకారం జీఎస్టీ వసూళ్లు జరగడం లేదనేది జగమెరిగిన సత్యం.

**జీఎస్టీ ఉత్సవ్ స్ఫూర్తితో ముందడుగు:-**

వాణిజ్య పనుల శాఖలోని కొందరు ముఖ్యుల అలసత్వం, కర్తవ్య పాలనలో లోపాయికారి లావాదేవీలు.. ప్రభుత్వ ఆశయానికి ,నిర్దేశిత లక్ష్యానికి చేరువ కావడం లేదనేది.. దాచినా దాగని సత్యం. నవ్యాంధ్ర ప్రగతి వికాసాలకు, సమగ్రాభివృద్ధికి సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్‌ను బలమైన ఆదాయ వనరుగా..అత్యంత ప్రయోజన కారిగా కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందు నిమిత్తం సాక్ష్యాత్తు దేశ ప్రధానిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి తొలిసభ నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమైన ప్రధాని సభను స్ఫూర్తిగా తీసుకొని, వాణిజ్య పన్నుల శాఖ.. గతం గుంతలను పూడ్చి ., రాష్ట్ర సమగ్రాభివృద్ధికి.. పారదర్శక,జవాబూ దారీ తనంతో ముందుకు సాగాలనే అభిలాష.. ఎల్లెడలా వ్యక్త మవుతోంది.

# రైతులకు అండగా నిలవండి

## వీడియో కాన్ఫరెన్స్‌లో వైసిపి నేతలకు జగన్ సూచన

**అమరావతి, సూర్య వాస్తవం:** తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, వారికి అండగా నిలవాలని వైసిపి నేతలకు మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయం నుండి పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో గురువారం ఉదయం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రైతులకు భరోసా లేకుండా చేశారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పక్కాగా ఉచిత పంటలబీమా అమలు చేశామని, 85 లక్షలమంది రైతులకు, 70 లక్షల ఎకరాల్లో ఉచిత ఇన్సూరెన్స్ ఇచ్చామని తెలిపారు. రైతుల తరుపున ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించిందని చెప్పారు. ఐదేళ్లలో 54.44 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్లు పరిహారం ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు 19 లక్షల రైతులకే బీమా అందుతోందని, రుణాలు తీసుకున్న 19 లక్షల రైతులకే బ్యాంకులు బీమా కల్పించాయని, మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.



రెండేళ్లుగా ఏ సీజన్లోనూ ప్రభుత్వం ప్రీమియం కట్టలేదని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వ్యవసాయం దారుణంగా మారిందని అన్నారు. రైతులకు ప్రభుత్వం నుండి ఒక్క పథకమూ రావడం లేదని, ఇన్‌పుట్ సబ్సిడీ లేదని, అన్నదాత సుఖీభవ లోనూ మోసం చేశారని చెప్పారు. ఇ- క్రాప్‌కు మంగళం పాడారని, రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. పంటలకు గిట్టుబాటుధర లేక రైతాంగం తీవ్ర కష్టాల్లో ఉందని అన్నారు. అయినా టిడిపి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. 16 నెలల్లో రైతులకు ఎప్పుడూ ఏదో ఒక కష్టం వస్తోందని తెలిపారు. మొంథా తుపాను విషయంలో ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసుకుందని, క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు సరిగా లేవని చెప్పారు. కొత్త మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని, ఇప్పటికే కోటి సంతకాల కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నవంబరు 11న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలని, కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొనాలని జగన్ కోరారు.

## సంపాదకీయం

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2.0

ఎన్నికల సంఘం మరో అడుగు ముందుకు వేసేందుకి సిద్ధమైంది. ఎంత వ్యతిరేకత వచ్చినా.. ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. పాన్ ఇండియా లేవెల్లో.. ఓటర్ సర్వే నిర్వహించాలని డిసైడ్ అయింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. రెండో విడతకు తేదీలు కూడా ప్రకటించేసింది.. బీహార్ ఎన్నికల ముందు.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో చేసిన ఓటర్ జాబితా సవరణ.. ఇండియన్ పాలిటిక్స్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. బీహార్‌లో ఓటర్ సర్వేతో 60 లక్షలకు పైగా నకిలీ, బోగస్ ఓట్లని తొలగించింది ఎన్నికల సంఘం. దీనిపై.. అక్కడి రాజకీయ పార్టీల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ.. ఈ అంశంలో ఎన్నికల సంఘం దూకుడుగా ముందుకెళ్లాలని నిర్ణయించుకుంది. బీహార్ తర్వాత.. రెండో దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో.. ఓటర్ జాబితా సవరణ చేపట్టనున్నట్లు తెలిపింది. తొలి దశలో బీహార్‌లో.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది ఈసీ. ఎన్నికల అధికారులతో ఈసీ సమావేశాలు:. బీహార్‌లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో.. 90 వేల కంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లను కవర్ చేశారు. ఈ ప్రక్రియలో.. రాష్ట్రం మొత్తం మీద ఎలాంటి అభ్యంతరాలు రాలేవని ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఓటర్ల భాగస్వామ్యం ఆదర్శమని.. ఎస్ఐఆర్‌లో పాల్గొన్న ఏడున్నర కోట్ల మంది బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు సీఈసీ జ్ఞానేశ్ కుమార్. తొలి దశ తర్వాత.. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులతో.. ఈసీ సమావేశాలు నిర్వహించి.. సమగ్రంగా చర్చించింది. రెండో దశలో.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టబోయే 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పేర్లను ప్రకటించారు. అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్‌లో.. సెకండ్ ఫేజ్ ఎస్ఐఆర్ నిర్వహించనున్నారు. ఇందులో.. 51 కోట్లమంది ఓటర్లు భాగం కానున్నారు. నవంబర్ 4 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ జాబితాను డిసెంబర్ 9న ప్రకటిస్తామని, తుది జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న విడుదల చేస్తామని చెప్పారు. అస్సాంలో ఓటర్ల జాబితా సవరణని.. విడిగా నిర్వహిస్తామని తెలిపారు. పోలింగ్ అధికారులకు ట్రైనింగ్:. ఓటర్ లిస్టుల్లో.. ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితత్వాన్ని నిర్ధారించడమే లక్ష్యంగా.. ఎన్నికల సంఘం ఈ ఓటర్ సర్వే చేపట్టబోతోంది. 1951 నుంచి.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ని నిర్వహించారు. 2004లో చివరిసారి ఈ ఎస్ఐర్ ప్రక్రియ జరిగింది. వలసలు, ఫేక్ ఓట్లు, బోగస్ ఓట్లు, 2002 తర్వాత నమోదిత ఓటర్లలో మరణించిన వారి ఓట్లని తొలగించడం లాంటి కారణాలతో.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం తప్పనిసరిగా మారింది. ఇప్పుడు.. తొమ్మిదోసారి ఓటర్ జాబితాను సవరిస్తోంది ఎన్నికల సంఘం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించబడే 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఓటర్ లిస్టులను ప్రస్తుతానికి బ్లాక్ చేశారు. తర్వాత.. ఓటర్లకు అన్ని వివరాలతో కూడిన ప్రత్యేకమైన ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇస్తారు. అర్హత కలిగిన ఏ ఓటరుని కూడా మిస్ చేయకుండా.. లిస్టులో అనర్హమైన ఓటర్లు ఎవరూ లేకుండా చూసుకుంటారు. పౌరసత్వానికి ఆధార్ ఓ ధ్రువీకరణ పత్రం కాదని, అయితే.. ఎస్ఐఆర్‌లో దానినొక ఐడెంటిటీ ప్రూఫ్‌గా సమర్పించొచ్చని ఎన్నికల సంఘం ప్రకటించింది. పాన్ ఇండియా లెవెల్లో ఓటర్ సర్వే అంటే మామూలు విషయం కాదు. అయినాసరే.. ఈసీ ఈ విషయంలో బలంగానే ముందుకెళ్తోంది. మన దేశంలో ఓటరు జాబితా సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా.. డూప్లికేట్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు, వలస వెళ్లిన ఓటర్ల పేర్లను తొలగించేందుకే.. ఎన్నికల సంఘం.. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపడుతోంది. ఓటు వేసేందుకు అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు.. ఓటర్ లిస్టులో ఉండేలా చూస్తోంది. కోట్లాది మంది యువ ఓటర్ల చేరిక వల్ల.. ఓటర్ లిస్టులు కూడా అప్‌డేట్ కావాల్సిన అవసరం ఉంది. అయితే.. కొన్ని రాజకీయ పార్టీలు ఈ రివిజన్‌ని మద్దతిస్తుండగా.. మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు ఈ ప్రక్రియ పట్ల తీవ్ర అభ్యంతరాలు, ఆందోళనని వ్యక్తం చేస్తున్నాయ్. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని.. ఈ రివిజన్ చేస్తున్నారని.. ఇది ఓటరు జాబితాలను తారుమారు చేసే ప్రయత్నమని ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ.. తమకు అనుకూలంగా లేని వర్గాలు, మోనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు, మహిళలు, పేద వర్గాల ఓటర్ల పేర్లను.. వ్యూహాత్మకంగా జాబితా నుంచి తొలగించే కుట్ర అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో.. ఓటర్లు తమ అర్హతని నిరూపించుకునేందుకు బర్త్ సర్టిఫికెట్ల లాంటి పత్రాలను సమర్పించాల్సి రావడం.. నిరక్షరాస్యులు, పేదలు, వలస కార్మికులకు కష్టమని వాదిస్తున్నారు. బీహార్‌లో జరిగిన ఫస్ట్ ఫేజ్ రివిజన్ తర్వాత.. లక్షలాది మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారు. ముఖ్యంగా.. ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేసే అవకాశం ఉన్నవారి పేర్లు.. ఎక్కువగా తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో.. ఎస్ఐఆర్‌పై కొన్ని పార్టీల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వన్ మ్యాన్.. వన్ ఓట్ అనే సిద్ధాంతం:. ముఖ్యంగా.. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లందరూ జాబితాలో ఉండేలా చూడటమే.. ఎస్ఐఆర్ లక్షఅయం. వన్ మ్యాన్.. వన్ ఓట్ అనే సిద్ధాంతాన్ని బలోపేతం చేసే ఉద్దేశం కూడా ఉంది. అనేక రాజకీయ పార్టీలు గతంలో ఓటర్ లిస్ట్‌లపై ఆందోళన వ్యక్తం చేశాయి. వాటన్నింటిని పరిష్కరించేందుకు కూడా ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఎస్ఐఆర్‌లో భాగంగా.. ఓటర్ జాబితాలోని ఓటర్లందరికీ.. బూత్ లెవెల్ ఆఫీసర్లు.. ప్రత్యేక ఎన్యుమరేషన్ ఫామ్స్ అందిస్తారు. అందులో.. సమగ్రమైన ఓటర్ జాబితాకు కావాల్సిన అన్ని వివరాలు ఉంటాయి. బీఎల్‌వోలు.. ప్రతి ఇంటికి 3 సార్లు వెళ్తారు. వలస వచ్చిన ఓటర్ల సమస్యని కూడా పరిష్కరిస్తారు. అంతేకాదు.. ఓటర్లు కూడా తమ ఎన్యుమరేషన్ ఫామ్స్‌ని ఆన్‌లైన్‌లోనూ సమర్పించొచ్చు. బీఎల్‌వోలు.. ఫామ్స్ పంపిణీ చేయడం ప్రారంభించాక.. ఓటర్ల తమ వివరాలను పాత ఓటర్ లిస్టుతో ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. 2003 ఓటర్ లిస్టులో.. తమ పేరు ఉందో లేదో చూసుకోవాల్సి ఉంటుంది. వారి పేర్లు గానీ వారి తల్లిదండ్రుల పేర్లు గానీ 2003 నాటి ఓటర్ లిస్టులో కనిపిస్తే.. వారు ఎలాంటి అదనపు పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదు. ఓటర్లు.. తమ చేరికను నేరుగా ఆన్‌లైన్‌లోనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకతని కాపాడేందుకు:. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకతని కాపాడేందుకు.. అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు.. రాజకీయ పార్టీల ప్రతినిధులను కలిసి.. ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి వివరించనున్నారు. ఎందుకంటే.. అనేక సార్లు రాజకీయ పార్టీలు ఓటర్ లిస్టుల గురించి ఆందోళనలు లేవనెత్తాయ్. అందువల్ల.. ఓటర్ లిస్టులో కచ్చితత్వం, పారదర్శకతని నిర్ధారించేందుకు.. ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలని నిర్ణయించింది. ఈ రివిజన్‌లో భాగంగా.. ప్రతి బూత్ లెవెల్ అధికారికి.. దాదాపు వెయ్యి మంది ఓటర్ల బాధ్యత అప్పగిస్తారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని.. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మానిటర్ చేస్తారు. బీహార్ మోడల్‌లా.. ఈ ప్రక్రియని విజయవంతం చేయడమే లక్ష్యమని చెబుతోంది ఈసీ. అదేవిధంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో.. ఎలాంటి దోషాలు లేని సమగ్రమైన ఓటర్ లిస్టులను ప్రకటించడమే.. రెండో దశ ఎస్ఐర్ లక్ష్యమని ఎన్నికల సంఘం గట్టిగా చెబుతోంది

# జగన్ తప్ప అంతా ఆన్ డ్యూటీ



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఎదుటి వారిపై విమర్శలు చేసే ముందు.. మనం ఎలా ఉన్నామో గ్రహించాలి. ఒక వేలితో చూపిస్తే.. పది వేళ్ళు మన వైపే చూపించే రోజులు ఇవి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అదే పరిస్థితి. అమ్మ పెట్టదు.. తిననివ్వదు అన్నట్టు ఉంది ఆ పార్టీ దుస్థితి. తుఫాన్‌తో ఏపీ అల్లాడిపోతోంది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. తన వయస్సును లెక్కచేయకుండా ప్రజలను విపత్తు నుంచి కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వానికి అండగా నిలవకపోయినా పర్వాలేదు. కానీ నిందించే ప్రయత్నం మాత్రం చేయకూడదు. చంద్రబాబు ప్రచార యావతో ఇదంతా చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పుడు ఆ ప్రచారమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్‌గా మారుతుంది. ఇంత జరుగుతుంటే మీ అధినేత ఎక్కడ అంటే మాత్రం సమాధానం కరువవుతోంది. ప్రస్తుతం ఏపీలో తుఫాను ముప్పు కొంతవరకు దాటినట్లు తెలుస్తోంది. ఒక్క సీఎం చంద్రబాబు కాదు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సైతం అదే పనిలో ఉన్నారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు తమ స్థాయిలో కష్టపడుతున్నారు. సొంత జిల్లాలతో పాటు నియోజకవర్గాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఎలాంటి ఉపద్రవం ఎదురు ఎదురొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష హోదా కావాలని కోరుతున్న జగన్మోహన్ రెడ్డి కనిపించకపోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. ప్రజల తరఫున అసెంబ్లీలో ప్రశ్నిస్తానని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి తనకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రజలు కష్టాల్లో ఉంటే అధికార పార్టీతో సమానంగా సేవలందించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ప్రస్తుతం బెంగళూరు ప్యాలెస్ లో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి. తాడేపల్లి కి వచ్చేందుకు ప్రయత్నించారు. కానీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందుకే రాలేకపోయారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. రద్దయినవి కేవలం విమాన సర్వీసులు మాత్రమే. ఆయన రావాలంటే రోడ్డు మార్గంలో రావచ్చు కదా? కారులో ఓ 6 గంటలు ప్రయాణిస్తే చేరుకోగలరు కదా? అనే ప్రశ్నలు లాజికల్ గా వినిపిస్తున్నాయి. ఎక్కడైనా బలప్రదర్శనలకు, జన సమీకరణలకు దిగాలంటే ఇట్టే ఆలోచన చేసే జగన్మోహన్ రెడ్డి.. పోలీసులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా? ఎన్నెన్ని అడ్డంకులు సృష్టించినా దాటి వెళ్ళిపోతారు. కానీ ప్రజలు కష్టాల్లో ఉంటే ఈ తెగువ ఎందుకు ప్రదర్శించడం లేదు అన్నది ప్రశ్న.

# మారుతోన్న స్వరం



**నెల్లూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఏపీలోవైయస్సార్ కాంగ్రెస్ వాయిస్ మారుతోంది. తమకు తాము బలం పెంచుకొని గెలుస్తామన్న ధీమా ఉంటే పర్వాలేదు. కానీ కూటమి మధ్య విభేదాలు వస్తాయని.. సామాజిక వర్గాల లెక్కలు మారుతాయని.. అందుకే ఒంటరిగా పోటీ చేసే తాము గెలుస్తామని లెక్కలు వేసుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే ఇటువంటి లెక్కలు మూడుసార్లు వేసుకుంది ఆ పార్టీ. కానీ ఒక్కసారి మాత్రమే గెలిచింది. అయితే ఇప్పుడు అదే ఫార్ములా తో 2029లో సైతం గెలుస్తామన్న ధీమాతో ఉంది. కానీ అది ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా టిడిపి, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతోందని వైసీపీ చెబుతోంది. ఆ గ్యాప్ తమకు లాభమని అంచనా వేస్తోంది. ప్రధానంగా ఈసారి కాపు సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అవుతుందని వైసిపి అంచనాగా ఉంది. అందుకే కాపు సామాజిక వర్గంలో ఆగ్రహం, ఆవేదన పెంచే పనిలో పడింది. నందమూరి బాలకృష్ణ వైసిపి హయాంలో చిత్ర పరిశ్రమకు ఎదురైన పరిణామాల గురించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తనదైన శైలిలో జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు. అయితే చిరంజీవిని తెరపైకి తెచ్చి కాపు సామాజిక వర్గాన్ని, మెగా అభిమానుల ముసుగులో రాజకీయం చేయాలని చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇంకో వైపు కందుకూరులో ఓ హత్యను కాపు, కమ్మ సామాజిక వర్గ మధ్య జరిగిన ఆధిపత్య పోరుగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. కాపుల్లో ఒక రకమైన మార్పు కోసం ఈ ఘటనను సాకుగా చూపే సాహసం చేసింది. కానీ ఈ విషయంలో అనుకున్నంత సక్సెస్ కనిపించ లేదు. టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వం విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టత ఉంది. ఆ మూడు పార్టీలు మరో 15 ఏళ్ల పాటు కలిసి వెళ్తాయని వారు బాహటంగానే చెప్పుకొస్తున్నారు. ఏకంగా రాయలసీమ వచ్చి ప్రధాని నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తామని తేల్చి చెప్పారు. అందుకే ఇప్పుడు నాయకత్వంతో పని లేకుండా రెండు పార్టీల క్యాడర్‌పై ఆశగా ఎదురుచూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎన్నికలు సమీపిస్తున్న కొలది ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతుందని అంచనా వేస్తోంది. 2024 ఎన్నికలకు ముందు కూడా క్యాడర్లో ఇదేవిధంగా గ్యాప్ వస్తుందని అంచనా వేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అటువంటిది ఏమీ లేకుండా పోయింది. రెండు పార్టీల మధ్య సమన్వయం సాగింది. టిడిపి తో జనసేన కలవడాన్ని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అనుకూలమైన వాతావరణం ఉన్నవారు జనసేనను విడిచిపెట్టి వెళ్లిపోయారు. పవన్ కళ్యాణ్ కూడా స్పష్టమైన ప్రకటన చేశారు. టిడిపితో కలయిక ఇష్టం లేని వారు బయటకు వెళ్ళిపోవచ్చు అని తేల్చిచెప్పారు. 2029 ఎన్నికలకు ముందు పవన్‌కళ్యాణ్ ఇదే విషయం చెబుతారు. కానీ ఎందుకో ప్రభుత్వ వైఫల్యాలపై కాకుండా.. ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య వచ్చే గ్యాప్ పై ఆశలు పెట్టుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

# క్యాష్ ఫర్ జాబ్

## తమిళనాడును కుదిపేస్తున్న స్కామ్

**చెన్నై, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** తమిళనాడు రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. అక్కడ అధికార పార్టీకి విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే చుక్కలు చూపిస్తోంది. తాజాగా టీవీకే పార్టీ తమిళనాడు రాష్ట్రంలో చోటు చేసుకున్న కుంభకోణాన్ని బయటపెట్టింది. ఇది ఆ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో చోటుచేసుకుందని టీవీకే ఆరోపించింది. టీవీకే ఆరోపణల ప్రకారం చూసుకుంటే.. తమిళనాడు రాష్ట్రంలోని మునిసిపల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఉద్యోగాల భర్తీ నిర్వహించారు. ఈ క్రమంలో ఒక్క ఉద్యోగానికి 25 నుంచి 35 లక్షల వరకు లంచాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఓ మనీలాండరింగ్ కేసు కు సంబంధించిన వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ సోదాలు నిర్వహించింది. తద్వారా ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై తమిళనాడు పోలీస్ శాఖకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ లేఖ రాసినట్టు తెలుస్తోంది. ఈ ముడుపుల వ్యవహారంలో బలమైన వ్యక్తులు ఉన్నారని ఈడీ అధికారులు అభియోగాలు మోపినట్టు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రంలోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ల పోస్టుల భర్తీకి 2024 లో రిక్రూట్మెంట్ ప్రక్రియ మొదలుపెట్టారు. ఈ ఉద్యోగాలకు తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా 1.12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన తమిళనాడు ప్రభుత్వం 2,538 ని ఎంపిక చేసింది. వీరికి గత ఏడాదిలో ముఖ్యమంత్రి స్టాలిన్ నియామక పత్రాలు అందజేశారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ముఖ్యంగా 150 మంది అభ్యర్థులకు ప్రయోజనం కలిగించే విధంగా పరీక్షలలో అక్రమాలకు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ అభియోగాలలో వెల్లడించింది. ఈ 150 మంది అభ్యర్థుల నుంచి 25 నుంచి 35 లక్షల చొప్పున డబ్బులు తీసుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఈ వ్యవహారం వెనుక అనేక మంది రాజకీయ నాయకులు.. ఇంకా కొన్ని సంస్థలు ఉన్నట్టు ఈడి ఆరోపించింది. ఈ వ్యవహారం పై దర్యాప్తు జరపాలని తమిళనాడు హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ కు ఈడి లేఖ రాయడం కలకలం కలిగిస్తోంది. ఈ అక్రమాలకు సంబంధించి 232 పేజీలతో ఆధారాలు కూడా. ఈ పరీక్షను అన్నా యూనివర్సిటీ నిర్వహించింది. ఆ విశ్వవిద్యాలయంపై కూడా దర్యాప్తు చేపట్టాలని ఈడీ కోరినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని తమిళనాడు మీడియా పట్టించుకోకపోయినప్పటికీ.. టీవీకే పార్టీ అధినేత ప్రధానంగా దృష్టి సారించారు. ఇటీవల కరూర్ ప్రాంతంలో జరిగిన తొక్కిసలాట ఘటన విషయంలో విజయ్ ని అధికార డిఎంకె టార్గెట్ చేసింది. అనుకూల మీడియాలో అడ్డగోలుగా కథనాలను ప్రసారం చేయించింది. అయితే అనువైన సమయం కోసం ఎదురుచూస్తున్న విజయ్.. అదును చూసి డీఎంకేను దెబ్బ కొట్టారు.. అంతేకాదు తమిళనాడు రాష్ట్రంలో ఉద్యమాలు నిర్వహించడానికి కసరత్తులు కూడా చేస్తున్నారు.

# పరుగులు పెడుతున్న వైట్ మెటల్

**ముంబై, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** వెండి ధరలు తగ్గాయి. ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గాయి, సురక్షిత స్వర్గధామాలకు డిమాండ్ గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ వచ్చే ఏడాది వెండి పెట్టుబడిదారులకు 50 శాతం వరకు రాబడిని అందించగలదని నిపుణులు విశ్వసిస్తున్నారు. గత రెండు వారాల్లో వెండి ధర 18 శాతం తగ్గిన తర్వాత, స్టాక్ మార్కెట్ వెలుపల ఆదాయం కోసం చూస్తున్న పెట్టుబడిదారులు కొత్తగా వెండిని కొనుగోలు చేయడాన్ని పరిగణించవచ్చు. ఇటీవలి బలహీనత ఉన్నప్పటికీ వచ్చే ఏడాది నాటికి వెండి 50 శాతం వరకు తిరిగి వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. రాబోయే కొన్ని నెలల్లో వెండి ధరలు ఔన్సుకు 50-55 డాలర్ల మధ్య స్థిరంగా ఉంటాయని, ఇటీవలి గరిష్టాల నుండి కొంత లాభం కోలుకునే అవకాశం ఉందని మేం విశ్వసిస్తున్నాము అని నిపుణులు అంటున్నారు. 2026 చివరి నాటికి ఇది ఔన్సుకు 75 డాలర్లకి చేరుకోవచ్చు. డాలర్ 90 వద్ద ఉంటే, దేశీయ ధరలు కిలోకు రూ.240,000కి చేరుకోవచ్చు. అంతర్జాతీయ వెండి ధరలు అక్టోబర్



16న ఔన్సుకు 54.45 డాలర్ల నుండి 10.9 శాతం తగ్గి 48.59 డాలర్లకి చేరుకున్నాయి, దేశీయ ధరలు అక్టోబర్ 14న కిలోకు రూ.182,500 నుండి 18 శాతం తగ్గి రూ.149,500కి చేరుకున్నాయి. ప్రపంచ వాణిజ్యంలో మెరుగుదల కారణంగా రిస్క్ అప్పిటైట్ మెరుగుపడటం, సురక్షిత స్వర్గధామాలకు డిమాండ్ పెరగడంతో విలువైన లోహాల పట్ల పెట్టుబడిదారుల ఆసక్తి తగ్గింది, ఫలితంగా వెండి ధరలు తగ్గాయి. ఈ నెల ప్రారంభంలో భారీ ర్యాలీ తర్వాత ఈ తగ్గుదల వచ్చింది, దీని ఫలితంగా వ్యాపారులు లాభాలను బుక్ చేసుకున్నారు. గత సంవత్సరంలో వెండి డాలర్ పరంగా 44 శాతం, రూపాయి పరంగా 55.72 శాతం రాబడిని ఇచ్చింది.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



## తైక్వాండో పోటీల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** మండల పరిధిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అనంతపురం నందు నిర్వహించిన తైక్వాండో పోటీలో పాల్గొని పలు పతకాలు సాధించారు.టి. సత్య బృస్లీ, హెచ్. నవనీత్, కీర్తి వన్య శ్రీ,ఎన్.జతిన్‌రెడ్డి, సి.వెన్నెల రెడ్డి, కే.గగనదీపిక, ఎమ్.నంధిత, కే.హర్షిని, టి.బన్ని, ఏ.యన్విత నైనా గోల్డ్ మెడల్ సాధించారు. టి.సత్యగౌరవ్, వై.గోకుల్ కృష్ణ, పి.ఆస్పియా ఐమాన్, ఎస్కె. షాకీర్, బనవత్ ఉమామహేశ్వరీ సిల్వర్ మెడల్ సాధించగా.. వై.చరణ్ తేజ్,ఆర్.గణదీప్, తిరుపతి అభిరామ్, ఎమ్.శ్రీవర్ధన్, టి.గౌతమ్ నంద, జె.రాజు, ఎన్.పునీత్‌రెడ్డి, బి.భవిష్యరెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కారస్పాండెంట్ ఆర్. అనురాధరెడ్డి, ఇంచార్జ్ కే.శశికళ, హైస్కూల్ టీచర్ టి.కవిత, పిఈటి వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం



**కదిరి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** నేషనల్ సోషల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో కదిరి ఎస్‌టిఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్మిత, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల ప్రభుత్వ పాఠశాల పరిసరాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్మిత మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విద్యతోపాటు సేవా రంగాలలో రాణించే విధంగా వారికి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాల ద్వారా వారికి చైతన్య వంతులుగా తీర్చిదిద్దే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని తెలిపారు, నేటి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయబృందం, విద్యార్థులను మమేకం చేయడంలో వారి కృషి ఎంతైనా ఉందని తెలిపారు, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఓ యూనిట్ 2 ఎస్, యాసిన్ పీర్, డాక్టర్ కృష్ణ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ నాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు వాహనాల ఢీ : పలువురికి గాయాలు



**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** గుత్తి పట్టణ చివర్లలోని కొత్తపేట గ్రామం వద్ద ఉన్న స్పందన ఫంక్షన్ హాల్ దగ్గర గుంతకల్ నుండి తాడిపత్రి రోడ్డుకు వెళ్ళు టిప్పర్ తాడి పత్రి నుండి గుత్తి లోకు వస్తున్న ఐ చర్ ఒకదానికోటి ఎదురు బదు లుగా ఢీకొనడంతో ఇరువురు డ్రైవర్లకు గాయాలు కావడంతో స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌లో వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినదని వారి వివరాలు తెలియవలసి ఉంది. పోలీసులు సమాచారం అందడంతో వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన స్థలాన్ని చేరుకొని ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఢీకొన్న వాహనాలను పక్కకు తొలగించడం జరిగినది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** పామిడి మండలం వంకరాజు కాలవ ఎంపీటీసీ సుబ్బారెడ్డి తమ్ముడు లక్కీరెడ్డి సూర్యప్రకాష్ అండ్ జయశ్రీ వివాహం ఇటీవల జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి, గుత్తి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ గురువారం వంకరాజు కాలవ గ్రామానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల, పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పామిడిలో కోటి సంతకాల సేకరణ





**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో, గుంతకల్ నియోజకవర్గంలో పామిడి మండలంలో వైఎస్ఆర్సిపి గుంతకల్ బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాలతో పామిడి పట్టణంలో ఒక కోటి సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టామని వైఎస్ఆర్సిపి పామిడి టౌన్ కన్వీనర్ నాగోరేశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు పలు వార్డులలో 10, 11, 13, 18వ వార్డులోని నారాయణస్వామి వీధి, సుదర్శన్ టాకీస్ ఏరియా, పలు కాలనీలలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబులేసు మాట్లాడుతూ ఈ ఉద్యమం ద్వారా రాష్ట్ర ప్రజల నుండి సంతకాలు సేకరించి, ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై నిరసన తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రచారంలో భాగంగా నియోజకవర్గ మరియు జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నివారించాలన్నారు. ప్రైవేటీకరణ వల్ల వైద్య, విద్యా రంగాలపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రజలకు తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రపల్లిలో ఉద్యాన శాఖాధికారి పర్యటన





**ప్యాపిలి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ప్యాపిలి మండలంలోని చంద్రపల్లి గ్రామంలో గురువారం ఉద్యాన శాఖ అధికారి జి. కళ్యాణి అరటి పంటలను పరిశీలించారు. ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఉద్యాన పంటల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.కళ్యాణి మాట్లాడుతూ, అరటిలో సిగటోక ఆకు మచ్చ తెగులు వర్షాకాలంలో అధికంగా వ్యాపిస్తుందని, దీనివల్ల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. తెగులు నియంత్రణకు ప్రొపికొనాజోల్, కార్బెండజిమ్ ం మ్యాంకోజెబ్, ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ ం టెబ్యూకొనాజోల్ వంటి మందులను 25 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని సూచించారు. తోటల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, ఎండిపోయిన ఆకులను తొలగించడం, సిఫారసు దూరంలోనే మొక్కలు నాటడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### డీఎస్పీ చెంచు బాబు



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు అన్నారు.పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా డిఎస్పి చెంచు బాబు ఆదేశాల మేరకు నాయుడుపేట పట్టణ సీఐ బాబి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ చెంచుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులతోపాటు పోలీసులు రక్తదానం చేశారు. అనంతరం వారికి డీఎస్పీ చెంచు బాబు,సీఐ బాబి,ఎస్ఐ ఆదిలక్ష్మి లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడమేనని డీఎస్పీ అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు.





### ట్రాఫిక్ ఉల్లంఘనలపై

## పోలీసుల చర్యలు

**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** అనంతపురం నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై నగర పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నగరంలోని సిఐలు, ఎస్సైలు వారి వారి పరిధుల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ల డ్రైవింగ్ లపై చర్యలు తీసుకున్నారు.



# సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోండి

### స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు, అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రికి పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.



# పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** అన్నమయ్య జిల్లా పోలీసుల కృషి ఫలించింది! బాలికలపై లైంగిక నేరాల నివారణ చట్టం కింద నమోదైన కీలక కేసులో, చిత్తూరు పోక్సో కోర్టులో ముద్దాయికి కఠిన శిక్ష విధించింది. పోక్సో న్యాయమూర్తి ఎం.శంకర్ రావు శిక్ష విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. జిల్లాలో మహిళలు, పిల్లల రక్షణే తమ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. నేరం రుజువు చేయడంలో అద్భుతంగా పనిచేసిన అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి కఠిన శిక్షలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

**కేసు వివరాలు మరియు తీర్పు ముఖ్యాంశాలు**

పీటీఎం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మద్దయ్యగారి పల్లెకు చెందిన ముద్దాయి పూల నరేంద్ర రెడ్డి (31) నమ్మించి,




అత్యాచారం చేసినట్లు కేసు నమోదైంది. బాధితురాలి తండ్రి 29/11/2023 తేదీన ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ డి. రవీంద్ర బాబు కేసు నమోదు చేశారు. ఈ నేరం గురువారం చిత్తూరు పోక్సో కోర్టులో నేరం రుజువైంది. దీంతో ముద్దాయికి 20 ఏళ్ల జైలుశిక్షతో పాటు, రూ. 10,000/- జరిమానా విధించారు. బాధితురాలికి పరిహారంగా రూ.లక్ష చెల్లించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ని కోర్టు ఆదేశించింది.

**విజయం సాధించిన బృందానికి ఎస్పీ అభినందనలు**

ఈ కేసు దర్యాప్తు నుండి శిక్ష పడే వరకు నిరంతరం కృషి చేసిన అధికారులు, సిబ్బంది వివరాలు. స్పెషల్ పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.మోహన కుమారి, తొలి దర్యాప్తు అధికారి కె.కేశప్ప, డీఎస్పీ, మదనపల్లె, చార్జిషీట్ దాఖలు చేసిన అధికారి జి.ప్రసాద్ రెడ్డి, డీఎస్పీ, మదనపల్లె, ప్రస్తుత డీఎస్పీ (మదనపల్లె సబ్-డివిజన్): మహేంద్ర, ప్రస్తుత సీఐ వెంకటేశ్వర్లు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎం. మురళీధర్. చిత్తూరు కోర్టు లైజనింగ్ టి.సి. సాయి సుధాకర్‌ను ఎస్పీ ధీరజ్ ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా ఆర్థిక ప్రగతికి అధికారులు కృషి చేయాలి



## పెట్టుబడి రాయితీ కింద 17 పరిశ్రమలకు రూ.12.46 కోట్ల మంజూరు

## అమ్మకం పన్ను రాయితీ రూ.1.10 కోట్లు, వడ్డీ రాయితీ పథకం ద్వారా రూ.16.18 లక్షలు: జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి, సూర్య వాస్తవం అక్టోబర్ 30 :** శ్రీ సత్యసాయి జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులకు చేసుకున్న దరఖాస్తులను సమీక్షించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా అనుమతులను సత్వర మంజూరు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన రాయితీలను సమీక్షించి పెట్టుబడి రాయితీ కింద 17 పరిశ్రమలకు గాను రూ. 12.46 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా ఐడిపి పాలసీ పథకం కింద అమ్మకం పన్ను రాయితీ రూ. 1.10 కోట్లు, టెక్స్టైల్ పాలసీ పథకం ద్వారా వడ్డీ రాయితీ పథకం ద్వారా రూ. 16.18 లక్షలు మంజూరు చేశారు,వచ్చే నవంబరు 14, 15 తేదీలలో విశాఖ పట్టణంలో జరిగే "పార్ట్నర్షిప్ సమ్మిట్"కు సంబంధించిన అవగాహన ఒప్పందాలు భూమి పూజలు పరిశ్రమల ప్రారంభోత్సవాల గురించి సమీక్షించారు. జిల్లా నుంచి పార్ట్నర్షిప్ సమ్మిట్ కు హాజరయే.. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఐదు పరిశ్రమలు, అలాగే భూమి పూజకు సిద్ధంగా ఉన్న ఏడు పరిశ్రమల గురించి సమీక్షించారు. ఏపీఐఐసీ కి సంబంధించిన పరిశ్రమల ప్రగతిని మరియు వాటికి సంబంధించిన అంశాల గురించి కూడా సమావేశంలో చర్చించారు. హిందూపురం నందు గ్రీన్ కో కంపెనీ వారు నిరుద్యోగులకు సోలార్ ల్యాబ్ ట్రైనింగ్ కు సంబంధించిన పరికరాలు ఇన్స్టాల్ చేయడానికి ఆమోదం తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజరు జే నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఎల్ డి ఎం రమణ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంఘటితంగా పోరాడాలి: సీపీఎస్ఈఏ

**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (సీపీఎస్ఈఏ) గోరంట్ల మండల శాఖ తరపున సంఘ వ్యవస్థాపకులు మరియు జాతీయ నూతన పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం ఆర్థిక కార్యదర్శి పాలెల రామాంజ నేయులు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఉప విద్యాశాఖాధి కారి జాన్ రెడ్డెప్పకి మరియు మండల విద్యాశాఖ అధికారి గోపాల్ కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు నీలం అశోక్ , జొన్నలగడ్డ చిట్టెమ్మ ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గోరంట్ల ఎంఆర్సీలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏ సంఘంలో అయినా సభ్యులందరూ సంఘటితమైతేనే సమస్య పరిష్కారాలు జరుగుతాయని తెలియజేశారు, రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులందరూ సంఘటితం అయ్యి పోరాడాల్సిన సమయం ఆసన్నమైం దని దిశా నిర్దేశం చేసి, అతి త్వరలో భవిష్యత్ ప్రణాళికను ప్రకటిస్తామని తెలియజేశారు. అనంతరం అవార్డు గ్రహీతలతో పాటు జిల్లా అపవిద్యాశాఖాధికారిని, మండల విద్యాశాఖ అధికారిని, రామాంజ నేయులు యాదవ్ ని ఒక జ్ఞాపిక ,శాలువా ,పూలమాలతో,ఘనంగా సత్కరించారు. అలాగే ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన



డీఎస్సీలో ఎంపికై ఇదే మండలంలో చేరిన పాలసముద్రం హైస్కూల్లో పీడీ గంగరాజు (ఇదే మండల వాసి), కమ్మవారి పల్లె యూపీ స్కూల్లో వీరేష్, బాయ్స్ హైస్కూల్లో అజీజ్ బాష, హైస్కూల్ నందు శారదా మున్నిషా , గర్ల్స్ హైస్కూల్ పిడి రేఖ లకు శుభాకాంక్షలు తెలుపుతూ , పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికి, ఏ పి సి పి ఎస్ ఈ ఏ సంఘం యొక్కసభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సురేష్ రాజు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, నాగభూషణ, రాధా రమణ, నాగేంద్ర, సుభాష్ నాయక్, విజయ్ కుమార్, రవి, జయచంద్ర నాయక్, శేషాద్రి, మహేష్, కిష్టప్ప , శ్రీనివాసులు, సోమశేఖర రాజు,మదన్మోహన్, మహేష్ ,సురేష్, రజిత, రత్న, శ్రీదేవి ,పద్యాలత, అశ్విని, స్వర్ణలత, గీత ,సంప్రీతి ,సునంద, శివకుమారి శ్రీవాణి, అయేషా, హసీనా , తేజస్విని,రమణమ్మ, అశ్విని బాయి, వెంకటలక్ష్మి, కృష్ణకుమారి, భయ్యా రెడ్డి, విజయ్ చంద్రారెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, సత్యనారాయణ రెడ్డి, అయ్యప్ప నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మదన్మోహన్, హనుమంతు, నరేష్, కిపాయితుల్లా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## •నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట, సూర్య వాస్తవం అక్టోబర్ 30:** కూటమి ప్రభుత్వం రైతులు అన్ని విధా లాగా అండగా ఉంటుందని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరు పేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.గురువారం ఆయన పెళ్ళకూరు మండలంలోని చిల్లకూరు పిఏసిఎస్ గోదాము ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలియజేశారు. మూడు విడతలుగా రైతులకు యూరియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు యూరియా కూపన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు పిఏసిఎస్ చైర్మన్ కె.వి నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయకులు మీరం పెంచలయ్య, కోగిలి వాసు, ప్రభు, రత్నయ్య నరసింహులు, సాయి పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## టెన్త్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా గోరంట్ల మండలంలోని పరీక్ష కేంద్రాలైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, న్యూ మాంటిసోరి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల పరిశీలనకు విద్యాశాఖ నుండి అసిస్టెంట్ కమిషనర్, ఎగ్జామినేషన్స్ లాజర్, డీవైఈవో జాన్ రెడ్డెప్ప గోరంట్ల మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్‌తో జిల్లా అధికారులు మాట్లాడుతూ గదిలో సరైన వెలుతురు ఫ్యాన్లు, లైట్లు, టాయిలెట్స్ విద్యార్థులకు అన్ని సక్రమంగా ఉండేటట్లుగా చూడాలని సూచించారు. అనంతరం అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలన చేసి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్స్ లాజర్ డివైఈవో జాన్ రెడ్డప్ప, బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి ఈశ్వర్ ప్రసాద్ తో పాటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమం



**గుత్తి, సూర్య వాస్తవం అక్టోబర్ 30:** గుత్తి మండలం పోలీసుల అమ రవీరుల వారోత్సవాలు గుత్తి పోలీస్ స్టేషన్‌లో మహర్షి ఈఎం హైస్కూల్ ఎన్సిసి విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్ఐ సురేష్ బాబు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహర్షి స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను గుత్తి పోలీస్ స్టేషన్కు పిలిపించి ఇక్కడ పోలీస్ స్టేషన్ ఎలా ఉం టుంది ఇక్కడ కేస్ ఫైల్ ఎలా ఉం టాయి కంప్యూటర్లు తర్వాత పో లీసు లు వాడే పిస్తోల్స్ విద్యార్థు లకు దగ్గర్నుంచి చూసే వాటి పై అవగాహన కల్పించారు జరిగిం ది.దీనిపై ఎస్సై సురేష్ మాట్లాడు తూ ప్రతి విద్యార్థి మంచి చదువు లు చదివి మంచి ఉద్యోగం సాధిం చి ప్రజల సేవ చేయడానికి విద్యా ర్థి దశ నుంచి మంచిగా చదువు కొని మంచి మార్కులతో పాస్ అ య్యి దేశ భవిష్యత్తు తరగతి గది లోనే నిర్మితం అవుతుందని తెలి యజేశారు మంచి ఉద్యోగం పొం ది మీరు మీ కుటుంబానికి దేశాని కి మంచి పేరు తీసుకొస్తారని కో రుకుంటున్నాను ఈరోజు మిమ్మ ల్ని పిలిపించడానికి ముఖ్య కార ణం పోలీస్ డ్యూటీ లో ఉండి చ నిపోయిన వందల మంది త్యాగా లను గుర్తు చేసుకోవడానికి వారు త్యాగాలు వృధా పోకుండా వాళ్ళ ని ప్రతి సంవత్సరం గుర్తు చేసు కుంటూ వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలు చేయడం జరుగు తుందని తెలియజేశారు.

## పోలీసుల రక్తదాన శిబిరంలో పోట్లపూడి రాజేష్




**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా గురువారం నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రక్తదాన శిబిరంలో టిడిపి నేత,ఎస్ జె జెవెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ యువత స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ యువత సుమారు 20 మంది యువకులు రక్తదానం చేశారు.అనంతరం నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు,పట్టణ సీఐ బాబి,ఎస్సై ఆదిలక్ష్మి లు ధ్రువపత్రాలను అందజేశారు.అలాగే స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడానికి సహకరించిన టిడిపి నేత పాట్లపూడి రాజేష్ ను డీఎస్పీ చెంచు బాబు,సిఐ బాబీలు అభినందించారు.ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ మాట్లాడుతూ ఏటా పోలీసుల అమర వీరుల దినోత్సవ సందర్భంగా నాయుడుపేట పట్టణంలో పోలీసులు ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరంలో తమ యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# సత్య సాయిబాబా జయంత్యుత్సవాలకు
# రాష్ట్ర మంత్రులతో కమిటీ

**పర్యాటక శాఖ తరపున రూ.10 కోట్లు, మునిసిపల్ శాఖ తరపున రూ.2 కోట్లు మంజూరు**

**ముఖ్యమంత్రి,డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** భగవాన్ సత్య సాయిబాబా 100వ జయంత్యుత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. ఎమ్మెల్యే కోరిన మేరకు కూటమి ప్రభుత్వం జయంత్యుత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా బాబా వేడుకల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి పర్యాటక తరపున నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా తమ లేఖ ద్వారా నిధులు ఇవ్వాలని కోరడంతో అందుకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెంటనే స్పందించి పుట్టపర్తి సత్యసాయిబాబా వేడుకలకు రూ.10 కోట్లు నిధులను కేటాయిస్తూ పర్యటకశాఖ ఈనెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ శాఖ మంత్రి నారాయణను కోరడంతో పురపాలక శాఖ మంత్రి వెంటనే స్పందించి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు ప్రత్యేక నిధులకు కేటాయిస్తూ ఏర్పాట్ల కోసం రాష్ట్ర మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్ బాబా ఉత్సవాల కమిటీ చైర్మన్ గా ,పయ్యావుల కేశవ్ , సత్యకుమార్ యాదవ్ ,కందుల దుర్గేష్ , సవిత,ఆనం రామనారాయణ రెడ్డి లను సభ్యులుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. మంత్రులకమిటీ ఏర్పాటు పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ,కూటమి ప్రభుత్వానికి ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్రకుల అవినీతి అధికారులను నిలదీస్తున్న
## రామచంద్రపై సస్పెన్షన్ వేటు

- ముక్తకంఠంతో ఖండించిన ప్రజా సంఘాలు




**అనంతపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** మండల విద్యాశాఖ అధికారి రామచంద్ర గొంతు నొక్కడం కోసం ఎలాంటి తప్పు జరగకపోయినా జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి శైలజ తన భర్త సహాయంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఏకపక్ష నిర్ణయంతో సస్పెండ్ చేయడాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యాశాఖలో రిజర్వేషన్ వర్గాలకు రావాల్సినటువంటి ప్రయోజనాలను నిరంతరం ప్రశ్నిస్తున్నందుకు మండల విద్యాశాఖ అధికారి హెచ్ రామచంద్ర ను సమగ్ర శిక్ష ఏ పి సి శైలజ అగ్రకులం అహంభావంతో తన ప్రభుత్వం ఉందని జిల్లాలో ఉన్న దళిత ఆఫీసర్ మీద కుల వివక్ష కక్షగట్టి ఎప్పుడో మూడు సంవత్సరాల కిందట జరిగిన పనులలో తప్పు జరిగిందని తన బంధువు అయినా డీ జయరాం నాయుడుతో ఏకపక్షంగా ఒక ఫేక్ రిపోర్టు తయారుచేసి దాని మీద వివరణ అడగడం జరిగిందనీ కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దళిత ఆఫీసులను టార్గెట్ చేస్తూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ గారు రామచంద్ర సమక్షంలో జరిగిన పనిని జరగలేదని రామచంద్ర ను పిలవకుండా ఒక రిపోర్ట్ ఆధారంగా చేసుకొని రామచంద్ర పని చేసినటువంటి స్కూల్ రికార్డులు ఓచర్లు పేరెంట్స్ కమిటీ తీర్మానాలు ఇచ్చి ఆర్జేడీ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు మూడు రోజులు గడువు ఇవ్వడం వలన సవివరమైన ఆధారాలతో ఎలాంటి తప్పు చేయలేదని సమాధానం ఇచ్చే లోపు ఏకపక్షంగా కుట్రపూరితంగా కొందరు అవినీతి అధికారులను ప్రశ్నిస్తున్నాడని కోపంతో మండల విద్యాశాఖ అధికారి రామచంద్రను వివరణ తీసుకోకుండా అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగింది . రామచంద్ర పై మోపిన నిరాధారమైన ఆరోపణలను పలు ప్రజా సంఘాలు ఖండిస్తున్నాయి . ప్రజా సంఘ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి రామచంద్రన్ చేయకపోతే జిల్లా యొక్క ఉద్యమాలకు స్వీకరణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి రమణ రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనిమిది నాగభూషణం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు ముత్యాలరాజు రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి వినోద్ తరువాత అధ్యక్షుడు కోటి మల్లేష్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నారాయణస్వామి ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాకలి శ్రీరాములు జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామతీర్థ జూటూరు రామాంజనేయులు నారాయణస్వామి నల్లప్ప సుబ్రహ్మణ్యం బిసి పరిరక్షణ సమితి బీసీ నాయకుడు సాకే నరేష్ లాయరు గుజ్జుల పోతులయ్య మాదిగ దండోరా అధ్యక్షుడు చిన్న పెద్దన్న లౌకిక రాజ్య పరిరక్షణ సమితి మండల రమేష్, నిర్వాసితుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాయినేని నాగేంద్ర ప్రసాద్, ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక కో ఆర్డినేటర్ డా. ముచ్చుకోట సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రప్ప శెట్టి కాలేజీలో విద్యార్థులకు ఇబ్బందులు: సీఐటీయూ



**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** నాయుడుపేట గుర్రప్ప శెట్టి కాలెజీలో సమస్యలతో మహిళా విద్యార్థుల బాధపడుతున్నారని తెలుసుకున్న సీఐటీయూ నాయకులు ప్రిన్సిపాల్‌కు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మమ్మ మాట్లాడుతూ కాళోజీ ఒక దగ్గర హాస్టల్ ఒక దగ్గర అని ఆడపిల్లల పై జరుగుతున్న ప్రమాదాలు నిరంతరం సోషల్ మీడియాలో చూస్తున్నాము అటువంటి తరుణంలో హాస్టలకి ఐదు కిలోమీటర్ల దూరం పెట్టడంతో రైల్వే ట్రాక్ దాటి వస్తున్నప్పుడు ఆడపిల్లలకు సెక్యూరిటీ లేక ఇబ్బందులు పడుతున్నారని అదే కాలోజిక సంబంధించిన స్థలం ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు కాళోజికి స్థలంలో హాస్టల్ కట్టి ఏర్పాటు చేస్తే సెక్యూరిటీ ఉంటుందని ఆ కాలేజీలో వసతులు లేవని ఆడపిల్లలు బాత్రూ కి పోతే దురవాసనను ఎదజల్లుతుందని సుబ్రం చేసే చీపర్లు అటెండర్లు లేరని ప్రిన్సిపాల్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఇన్ని ఇబ్బందులతో ఆ కాలేజీలో ఉన్న ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంటే ఈ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎందుకు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని వెంటనే బాత్రూములకు శుభ్రం చేసేందుకు చీపర్లను అటెండర్ లను ఆశలను ఏర్పాటు చేయకపోతే మహిళా సంఘం సిఐటియు ప్రజా సంఘాలతో పెద్ద పోరాటం చేపడుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శివకవి ముకుందా ఆటో యూనియన్ జిల్లా నాయకులు సతీష్ పరిశ్రమల నాయకులు ఎస్.కె అబ్దుల్లా మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి విజయమ్మ శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం భద్రతా ఏర్పాట్ల పరిశీలన





**పుట్టపర్తి, సూర్య వాస్తవం అక్టోబర్ 30:** కదిరి నియోజకవర్గం లోని తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ" కార్యక్రమంలో పాల్గొనను న్నారు. సీఎం పర్యటన సందర్భంగా భద్రతాపరమైన ఏర్పాట్లను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌తో కలిసి ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ గురువారం తలుపుల మండలంలోని పెద్దన్న వారిపల్లె గ్రామంలో పర్యటించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎస్పీ స్థానిక పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేస్తూ.. ముఖ్యమంత్రి పర్యటన మార్గం, హెలిప్యాడ్, పింఛను పంపిణీ చేసే లబ్ధిదారుల కాలనీ, పార్కింగ్ ప్రాంతాలలో సమగ్ర బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. వాహనాల నియంత్రణ, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవోలు సువర్ణ,శర్మ, డి.ఎస్.పి. శివన్నారాయణ స్వామి, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాలను కాపాడిన డ్రోన్లు



**బాపట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** మొంథా తుఫాను సహాయక చర్యల్లో భాగంగా పరిస్థితి అంచనా వేసేందుకు ప్రభుత్వం డ్రోన్లను వినియోగించింది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతోన్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించారు. వెంటనే అలెర్టు కావడంతో వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని పోలీసులు కాపాడారు. ఇదే కాకుండా.. లోతట్టు ప్రాంతాలను డ్రోన్ల సాయంతో పోలీసులు, అధికారులు పర్యవేక్షించారు. కొన్ని చోట్ల కొట్టుకుపోతున్న పశువులను డ్రోన్ల ద్వారా గుర్తించి ఒడ్డుకు చేర్చారు.

## ముందుకొస్తున్న సముద్రం... మత్స్యకారుల పూజలు



**బాపట్ల, కాకినాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఏపీలో మొంథా తుఫాను వణుకు పుట్టించింది. రాష్ట్రం చిగురుటాకుల వణికిపోయింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ పెను విపత్తు తీరం వైపు వచ్చే క్రమంలో ప్రతిక్షణం భయం భయమే. ఒకవైపు భారీ ఈదురుగాలులు, ఇంకోవైపు కుండపోతగా వానలు, మరోవైపు ఉవ్వెత్తున ఎగసిపడే రాకాసి అలలు ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేశాయి. శ్రీకాకుళం జిల్లా డుంకూరు నుంచి తిరుపతి జిల్లా తడ వరకు బంగాళాఖాతంలో కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ఎక్కడికక్కడే సముద్రం ముందుకు చొచ్చుకు వచ్చింది. దీంతో తీర ప్రాంతంలో భయాందోళనలు వ్యక్తం అయ్యాయి. చాలాచోట్ల తీరం కోతకు గురైంది. ప్రతి జిల్లాలోని తీరప్రాంతాల్లో ఇది స్పష్టంగా కనిపించిందితుఫాన్ దాటికి కాకినాడ తీరం అల్లకల్లోలంగా మారింది. తాళ్లరేవు నుంచి తొండంగి వరకు తీరం వెంబడి అలలు ఉవ్విత్తిన ఎగసిపడ్డాయి. తుఫాన్ తీరానికి సమీపిస్తున్న కొద్ది సముద్రంలో అలజడి మరింత తీవ్రంగా మారింది. తీరం వెంబడి రాళ్లగుట్టలు ఉన్నచోట ఎనిమిది నుంచి పది అడుగుల ఎత్తులో అలలు ఎగసిపడ్డాయి. శ్రీకాకుళం జిల్లాలోని తీర ప్రాంతంలో సైతం ఇదే పరిస్థితి ఎదురయింది. విశాఖ లో సైతం అలలు ఎగసి పడటం, సముద్రం ముందుకు రావడం వంటి కారణాలతో బీచ్ ప్రాంతాలను పూర్తిగా మూసివేశారు. అటువైపుగా పర్యాటకులను రానివ్వలేదు. ఉప్పాడ మత్స్యకారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అర కిలోమీటర్ దూరం వరకు సముద్రపు అలల శబ్దం వినిపించడంతో మత్స్యకారులు భయపడిపోయారు. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి చూడలేదని చెబుతున్నారు. తీరానికి చెంతనే ఉన్న వందలాది గ్రామాలకు సముద్రపు నీరు చుట్టుముట్టింది. దీంతో అధికారులు మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలించారు.సముద్రుడి ఉగ్రరూపం చూసి తీర ప్రాంతం వెంబడి మత్స్యకారులు(తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గతంలో చాలా విపత్తులు చూసామని.. ఏకకాలంలో వాన, ఈదురు గాలులు ఉన్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. అయితే ముందస్తు హెచ్చరికల విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫాన్ గా మారిన క్రమంలో ఏపీ ప్రభుత్వం ముందుగానే అప్రమత్తం అయ్యింది. ముందుగా మత్స్యకారులను అప్రమత్తం చేసింది. అప్పటికే చేపల వేటకు వెళ్లిన వారిని తీరానికి చేర్చింది. అయితే సముద్రం అల్లకల్లోలంగా మారిన క్రమంలో ఎక్కడికక్కడే మత్స్యకార మహిళలు పూజలు చేశారు. సముద్రుడు ఉగ్రరూపం నుంచి శాంతించాలని కోరుతూ తీరం వద్దకు వచ్చి మహిళలు పూజలు చేయడం కనిపించింది. అయితే తీరానికి తుఫాన్ తాకిన క్రమంలో 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. మొత్తానికైతే సముద్రుడి ఉగ్రరూపంతో మత్స్యకారులు బెంబేలెత్తిపోయారు.

# నటనకు రిటైర్మెంట్ తీసుకోను

రవితేజ నటించిన 'మాస్ జాతర' చిత్రం అక్టోబరు 31న (నేడు) విడుదలవుతోంది. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా గురించి రవితేజ మాట్లాడారు. 'ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగింది. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవు' అని రవితేజ తెలిపారు.





## మహాకాళి'లో
# భూమిశెట్టి కీలకపాత్ర

టాలీవుడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న కొత్త సినిమా 'మహాకాళి'. సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ) ఈ సినిమాను తెరకెక్కిస్తోంది. ఫీమేల్ ఓరియెంటేషన్‌లో రానున్న ఈ సినిమాలో కన్నడ నటి భూమిశెట్టి ప్రధానపాత్రను పోషిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించగా పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నటుడు రిషబ్ శెట్టి జన్మించిన కుందాపుర గ్రామమే భూమిశెట్టిది కూడా. భాస్కర్, బేబీ శెట్టి దంపతులకు జన్మించిన భూమి కన్నడ, తెలుగు అనర్గళంగా మాట్లాడతారు. ఇంజనీరింగ్ చదివిన ఆమె సంగీతం, నృత్య శిక్షణలు సైతం పూర్తిచేశారు. కన్నడ సీరియల్ కిన్నరితో కెరీర్ ప్రారంభించిన ఆమె తెలుగు సీరియల్ నిన్నే పెళ్లాడతాలో ప్రధాన పాత్రలో మెరిశారు. బిగ్‌బాస్ కన్నడ సీజన్ 7 టాప్‌ఫైవ్‌లో నిలిచారు. అక్కడ వచ్చిన గుర్తింపుతో కన్నడ చిత్రం ఇక్కత్ (2021)తో హీరోయిన్‌గా సినీ రంగ ప్రవేశం చేశారు. ఈ ఏడాదిలో విడుదలైన కింగ్డమ్ చిత్రంలో సత్య దేవ్ సతీమణి గౌరి పాత్రలో మెరిచారు. ఇప్పుడు మహాకాళితో భూమి శెట్టికి మంచి అవకాశం లభించింది.



# ఫైనల్‌కు భారత్

- హర్మన్‌ప్రీత్ సేన రికార్డు ఛేదన
- వన్డే ప్రపంచకప్‌లో 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన అమ్మాయిలు
- జెమీమా రికార్డు సెంచరీ
- ఆస్ట్రేలియాపై గెలుపుతో ఫైనల్‌కు భారత్





**ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో హర్మన్‌ప్రీత్ సేన నయా చరిత్రను లిఖించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 339 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి ఈ రికార్డు నెలకొల్పింది. జెమీమా రోడ్రిగ్స్(127నాటౌట్) చిరస్మరణీయ సెంచరీకి తోడు, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89) బ్యాటింగ్‌లో మెరిసారు. దీంతో వన్డే సెమీస్‌లో ఆస్ట్రేలియాపై ఐదు వికెట్లు తేడాతో నెగ్గిన టీమిండియా వన్డే ప్రపంచకప్ ఫైనల్లోకి మూడోసారి ప్రవేశించింది.**

**నవీ ముంబయి:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా అమ్మాయిలు నయా చరిత్ర లిఖించారు. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర పుటల్లోకెక్కారు. ఆ లక్ష్యం ఛేదించింది ఆషామాషీ జట్టుపై ఏమీ కాదు.. ఏడుసార్లు వన్డే ప్రపంచకప్ విజేత, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియాపై కావడం మరో విశేషం. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టును టీమిండియా బౌలర్లు కట్టడి చేయలేకపోయారు. లిచ్‌ఫీల్డ్(119) సెంచరీకి తోడు, అలీసా పెర్రీ(77), గార్డినర్(63) అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో ఆ జట్టు 49.5ఓవర్లలో 338 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ లక్ష్యాన్ని టీమిండియా ఛేదిస్తుందా..? అనే అభిమానుల ఆశలను పటాపంచలు చేస్తూ హర్మన్‌ప్రీత్ సేన మరో 9బంతులు మిగిలి ఉండగానే 5వికెట్లు నష్టపోయి 341పరుగులు చేసి ఫైనల్లోకి దూసుకెళ్లింది. టీమిండియా గెలుపులో జెమీమా రోడ్రిగ్స్(127నాటౌట్) సెంచరీకి తోడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89) అర్ధసెంచరీతో మెరిసింది. వీరిద్దరూ 3వ వికెట్‌కు 167పరుగులు జతచేసి గెలుపుకు బాటలు వేశారు. ధాటిగా ఆడే క్రమంలో హర్మన్‌ప్రీత్ ఔటైనా.. దీప్తి శర్మ(24), రీచా ఘోష్(26) సహకారంతో జెమీమా రోడ్రిగ్స్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందిం చింది. దీంతో భారత మహిళలజట్టు మూడోసారి ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోడ్రిగ్స్‌కు లభించగా.. నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. వన్డే ప్రపంచకప్ ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్ రికార్డుపుటల్లో కెక్కింది. ఛేదనలో భాగంగా భారత్ తరఫున అత్యధిక పరుగులు కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలువగా.. ప్రపంచకప్‌లో స్కీవర్ బ్రంట్ (148నాటౌట్) తర్వాత అత్యధిక పరుగులు కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. అంతకుముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా ఓపెనర్ ఫొబే లిచ్‌ఫీల్డ్(119) శతకానికి తోడు అలీసా పెర్రీ(77), అష్ గార్డ్‌నర్ (63) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌కు ఆదిలోనే కెప్టెన్ అలీసా హేలీ(5) వికెట్ కోల్పోయింది. లిచ్‌ఫీల్డ్, పెర్రీ 155 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో గార్డినర్(63) దూకుడుగా ఆడడంతో ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌటైంది. శ్రీచరణి, దీప్తికి రెండేసి, క్రాంతి గాడ్, అమన్‌జోత్, రాధా యాదవ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

ఆస్ట్రేలియా మహిళల ఇన్నింగ్స్: హీలీ (బి)క్రాంతి గాడ్ 5, లిచ్‌ఫీల్డ్ (బి)అమన్‌జ్యోత్ కౌర్ 119, ఎల్లైసే పెర్రి (బి)రాధా యాదవ్ 77, బెత్ మూనీ (సి)రోడ్రిగ్స్ (బి)శ్రీచరణి 24, సథర్లాండ్ (సి అండ్ బి)శ్రీచరణి 3, గార్డినర్ (రనౌట్)క్రాంతి గాడ్/రీచా 63, మెక్‌గ్రాత్ (రనౌట్) రోడ్రిగ్స్/రీచా 12, కిమ్ గ్రాత్ (రనౌట్) అమన్‌జోత్/రీచా 17, కింగ్ (సి)రీచా (బి)దీప్తి 4, మెలినెక్స్ (బి)దీప్తి 0, స్కట్ (నాటౌట్) 1, అదనం 13. (49.5ఓవర్లలో ఆలౌట్) 338పరుగులు.
వికెట్ల పతనం: 1/25, 2/180, 3/220, 4/228, 5/243, 6/265, 7/331, 8/336, 9/336, 10/338 బౌలింగ్: రేణుకా సింగ్ 8-0-39-0, క్రాంతి గాడ్ 6-0-59-1, శ్రీచరణి 10-0-49-2, దీప్తి శర్మ 9.5-0-73-2, అమన్‌జోత్ కౌర్ 8-0-51-1, రాధా యాదవ్ 8-0-66-1. ఇండియా మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (ఎల్‌బి)కిమ్ గ్రాత్ 10, స్మృతి మంధాన (సి)అల్లైసే హీలీ (బి)కిమ్ గ్రాత్ 24, రోడ్రిగ్స్ (నాటౌట్) 127, హర్మన్ ప్రీత్ కౌర్ (సి)గార్డినర్ (బి)సథర్లాండ్ 89, దీప్తి శర్మ (రనౌట్)కిమ్ గ్రాత్/హీలీ 24, రీచా ఘోష్ (సి)కిమ్ గ్రాత్

Truth of News RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# ఎంత కష్టం.. ఎంత నష్టం

## రైతు కంట కన్నీరు...

**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఆంధ్రప్రదేశ్ లో మొంథా తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందకుండానే నాశనమయిపోయింది. 243 మండలాల్లో తీవ్ర పంటన నష్టం జరిగింది. చేతికి వచ్చిన పంట నేలవాలింది. అరటి, బత్తాయి వంటి తోటలు పూర్తిగా ఈదురుగాలులకు ధ్వంసమయ్యాయి. మిరప, పత్తి రైతులు నష్టపోయి కూడా ఆందోళన చెందుతున్నారు. కంది, అరటి, బొప్పాయి, వేరుశెనగ వంటి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. 22 రెండు జిల్లాల్లో మొంథా తుపానుతో భారీగా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ అన్ని జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు... వరి సాగు చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. భారీ వర్షాలకు, ఈదురుగాలులకు వరిపంట దెబ్బతినింది. డెల్టా ప్రాంతంలో సాగవుతున్న వరి నేలకొరిగింది. వరి ప్రస్తుతం కంకుల దశలో ఉంది. మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తున్న దశలో భారీ వర్షం, గాలులకు పంట దెబ్బతినింది. మరో పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న దశలో నష్టం వాటిల్లినట్లు అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పంటపై ఆశలు వదులుకోనున్నారు. వేల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు ఇక కోలుకోలేని పరిస్థితి నెలకొంది. పంట నష్టాన్ని అంచనా వేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతుల నుంచి వివరాలను



సేకరిస్తున్నారు. పెట్టుబడి వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. . వర్షపు నీరు పొలాల్లోకి చేరడంతో పంట పూర్తిగా నాశనయినట్లేనని అన్నదాతలు విలపిస్తున్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఈదురుగాలులు కూడా బలంగా వీస్తాయని, గంటకు అరవై నుంచి డెబ్బయి కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నందును ఎవరూ వీలయినంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు కోరుతున్నారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని, అలాగే ప్రయాణాలు కూడా వీలయినంత మేరకు మానుకోవాలని సూచించింది. ఈదురుగాలులు వీస్తూ... మొంథా తుపాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు పడుతున్నాయి. గాలుల తీవ్రత కూడా పెరిగింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. తీరంలో అలలు ఎగసిపడుతున్నాయి. తుపాన్ ప్రభావంతో భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి. ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. తీర ప్రాంతాల్లో పలు చోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. తుపాన్‌గా బలహీనపడుతున్న మొంథా రానున్న ఆరు గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాకఖ తెలపింది. ఆంధ్రప్రదేశ్ లోని 12 జిల్లాలకు భారీ వర్ష సూచన చే?ంది. తొమ్మిది జిల్లాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచనచేసిదం?. 9శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వరకూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఎకరాకు ముప్పయి నుంచి నలభై వేల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అరటి, కంది, బొప్పాయి, బత్తాయి వంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో అన్నదాతలు కోలుకోవడం కష్టమేనని అనిపిస్తుంది. ప్రభుత్వం పంట నష్టంపై అంచనాలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించింది. అయినా ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం వీరి నష్టాన్ని ఏమాత్రం పూడ్చులేదన్నది మాత్రం వాస్తవం.

# ఏపీకి తీర ప్రాంతం.. అదే ప్లస్.. అదేమైనస్..?

**కాకినాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** సువిశాల తీర ప్రాంతం ఏపీ సొంతం. తిరుపతి జిల్లా తడ నుంచి శ్రీకాకుళం జిల్లా డొంకూరు వరకు తీరం విస్తరించి ఉంది. అయితే ఏపీకి తీరం వరమో.. శాపమో తెలియని పరిస్థితి. ఎందుకంటే తరచూ తుఫానుల బెడద ఉంటుంది బంగాళాఖాతం నుంచి. ఏటా రెండు నుంచి మూడు తుఫాన్లు.. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి పెను తుఫాను. తుఫాన్లు వచ్చే క్రమంలో ఏపీ చిగురుటాకుల వణికి పోతుంది. తుఫాన్లతో అంతులేని నష్టం జరుగుతోంది. అయితే దేశంలో ఇతర రాష్ట్రాలకు లేనివిధంగా ఏపీకి మాత్రమే ఈ విపత్తులు ఎందుకు అనేది ఒక ప్రశ్న. అయితే ఏపీ భౌగోళిక స్థితిగతులే ఈ తుఫానులకు తరచూ కారణం. అందుకే ఏపీలో తీర ప్రాంతం పై తుఫాన్లు విరుచుకుపడుతుంటాయి.

**గుజరాత్ తర్వాత పెద్ద తీర రాష్ట్రం..**

గుజరాత్ తరువాత అతి పెద్ద తీర రాష్ట్రం ఏపీ మాత్రమే. సుమారు 974 కిలోమీటర్ల పొడవైన తూర్పు తీరరేఖ మనది. ఇది బంగాళాఖాతం వల్ల ఏర్పడింది. బంగాళాఖాతం ఉష్ణ మండలంలో ఉంటుంది. అందుకే ఇక్కడ ఉండే సముద్రపు నీరు కూడా ఎక్కువ వేడిని కలిగి ఉంటుంది. వేడినీరు తుఫానుల ఉత్పత్తికి ముఖ్యమైన ఇంధనం గా మారుతుంది. అందుకే బంగాళాఖాతంలో తరచూ తుఫానులు వచ్చి ఏపీ ని ఇబ్బంది పెడుతుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సముద్రాల కంటే బంగాళాఖాతంలో తుఫాన్లు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఈ సముద్రానికి సంబంధించి ఏపీలో తీర ప్రాంతం అధికంగా ఉంటుంది. సాధారణంగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు, తుఫాన్లు వాయువ్య దిశగా లేదా వాయువ్య పడమర దిశగా కదులుతూ ఉంటాయి. అందుకే ముందుగా ఏపీని తాకుతుంటాయి. అటు తరువాత ఒడిస్సా తో పాటు పశ్చిమ బెంగాల్ వైపు సంభవిస్తాయి. ఆంధ్రప్రదేశ్కు ఎక్కువగా ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు తుఫాన్ల బెడద ఉంటుంది. ఒక్కోసారి ఇది డిసెంబర్ వరకు కూడా కొనసాగుతుంది. ఈశాన్యం నుంచి వచ్చే రుతుపవనాల గాలులు, సముద్ర ఉష్ణోగ్రతలు కలిపి తుఫాన్లు



ఏర్పడడానికి కారణంగా మారుతున్నాయి. బంగాళాఖాతంలో వాయు పీడనంలో వచ్చే తేడాలు కూడా తుఫానులకు కారణం. ఈ తుఫానులకు ప్రభావితం అయ్యేది ముందుగా ఏపీ. ఏపీలో ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల వారికి ఎక్కువగా తుఫానుల తాకిడి ఉంటుంది. తీరానికి ఈ జిల్లాలు దగ్గరగా ఉండడమే అందుకు కారణం.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు.. అరిష్టమా..?

**కడప, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఏపీలో పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తుపాను ప్రభావంతో పలుచోట్ల ఎడతెరిపి లేకుండా వానలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ జిల్లా కడపలోని బ్రహ్మం గారిమఠంలో కురిసిన వర్షానికి వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం కూలిపోయింది. గత రెండు మూడు రోజులుగా ఇక్కడ వర్షం కురుస్తోంది. దీంతో ఈ నివాసం కూలిపోయింది. అయితే అది కారుల అలసత్యం కారణంగానే ఈ చారిత్రక స్థలానికి ఈ పరిస్థితి వచ్చిందని భక్తులు మండ పడుతున్నారు. వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శిస్తున్నారు.మొంథా తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కుప్పకూలింది. మొంథా తుపాను ప్రభావంతో గత కొన్ని రోజులుగా బ్రహ్మంగారిమఠంలో వర్షం పడుతోంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం కూలిపోయింది. అయితే ఈ ఘటనపై భక్తులు మండిపడుతున్నారు. కాలజ్ఞానకర్తగా వీరబ్రహ్మేంద్రస్వామి ప్రసిద్ధి చెందారు. ఎంతో మంది భక్తులు వీరబ్రహ్మేంద్రస్వామి సమాధిని దర్శించుకోవటానికి వస్తుంటారు. అలాగే నివాస గృహాన్ని సందర్శిస్తూ ఉంటారు. ఇంతటి చారిత్రక ప్రాశిస్త్యం కలిగిన బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు.. ఆ విషయంలో అలసత్వం వహించారని భక్తులు మండిపడుతున్నారు. 16 శతాబ్దం నాటి వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం పట్ల అధికారులు శ్రద్ధ చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్నప్పుడు మరమ్మతులు చేయించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటున్నారు. ఈ విషయంలో బ్రహ్మంగారి వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి చేస్తున్నామంటున్న అధికారులు.. ఈ ఘటనకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు బ్రహ్మంగారిమఠాన్ని సందర్శించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా పొరుగున ఉన్న కర్ణాటక నుంచి



కూడా భక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం అభివృద్ధి చేస్తామని అధికారులు చెప్తున్నారు. అయితే భక్తులకు మాత్రం కనీస వసతులు కల్పించడం లేదని ఇక్కడికి వచ్చే భక్తుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వర్షం కారణంగా బ్రహ్మంగారి నివాస గృహం కూలి పోవటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక కట్టడాన్ని కాపాడడంలో అధికారులు, వారసులు విఫలమయ్యారని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం కూలిపోవటంతో కొంతమంది భక్తులు అరిష్టమా అనే భయాందోళనకు కూడా గురౌతున్నారు. మరోవైపు బ్రహ్మంగారి మఠం నూతన అధిపతి నియామకం కోసం చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే వీరబ్రహ్మేంద్రస్వామివారి శిష్యులు,భక్తులతో పాటుగా పలువురు మఠాధిపతులు, స్వామీజీలతో దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మఠాధిపతిగా తమకు అవకాశం కల్పించాలని వేంకటాద్రి స్వామి, గోవింద స్వామి, భద్రయ్య స్వామి కోరారు. అలాగే తమ అర్హత పత్రాలను అధికారులకు అందించారు. ఆ తర్వాత భక్తులు, శిష్యులు, సమావేశానికి వచ్చిన ఇతర మఠాధిపతులు, స్వామీజీలు తమ అభిప్రాయాలు ఏమిటో రాతపూర్వకంగా అధికారులకు నివేదించారు. ఈ అభిప్రాయాలను పరిశీలించి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# అనంత వైసీపీలో షాక్..



**అనంతపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. కౌన్సిల్ సమావేశాలు నిర్వహించకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్నారనే ఆరోపణలపై కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను ప్రభుత్వం పదవి నుంచి తొలగించింది. ఆరోపణలపై నోటీసులు ఇచ్చినా స్పందించకపోవటంతోనే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీలోని పలువురు నేతలు, ఇతర పార్టీల్లోకి వలస వెళ్లారు. ముఖ్య నేతలు మొదలుకుని.. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా కూటమి పార్టీల్లో చేరిన పరిస్థితి. ఇక కార్పొరేటర్లు, కౌన్సిలర్లు గురించి చెప్పాల్సిన పని లేదు. దీంతో చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వైసీపీ అధికారం కోల్పోయింది. తాజాగా అనంతపురం జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను.. ప్రభుత్వం ఛైర్మన్ పదవి నుంచి తప్పించింది. మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న రాజ్ కుమార్.. 15 నెలలుగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సెప్టెంబర్ 22న షోకాజ్ నోటీసులు ఇచ్చింది.అయితే ప్రభుత్వం నుంచి షోకాజ్ నోటీసులు అందుకున్న మున్సిపల్ ఛైర్మన్ రాజ్ కుమార్.. నోటీసులపై వివరణ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోవడంతో కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విధులకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించలేదనే కారణాలతో పదవి నుంచి తొలగిస్తూ ఏపీ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు 2024 నవంబర్ నెల నుంచి 2025 ఏప్రిల్ నెల వరకూ.. రెండు నెలల వ్యవధిలో నిర్వహించాల్సిన కౌన్సిల్ మీటింగులను రాజ్ కుమార్ నిర్వహించలేదని జీవోలో పేర్కొంది.మరోవైపు తలారి రాజ్ కుమార్.. పండ్లు విక్రయించే వ్యాపారి. మున్సిపల్ ఛైర్మన్ కాకముందు తోపుడు బండిపై పండ్లు విక్రయించేవారు. ఇంటర్ వరకూ చదువుకున్నారు. తలారి రాజ్ కుమార్‌కు భార్య విజయలక్ష్మి, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పోషణలో భాగంగా రాజ్ కుమార్ 2021కి ముందు తోపుడుబండిపై పండ్లు విక్రయించేవారు. అయితే వైసీపీపై అభిమానంతో ఆ పార్టీలో కార్యకర్తగా పనిచేసేవారు. ఈ క్రమంలోనే వైసీపీ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఆయనకు లభించింది. కళ్యాణదుర్గం పదో వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆ తర్వాత ఆయనకు జాక్ పాట్ తగిలింది. ఊహించని విధంగా కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్ పర్సన్ పదవి వరించింది. అయితే ప్రభుత్వం మారటం.. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన తన పదవిని కోల్పోయారు.

# ఎల్ఆర్ఎస్ మరో 3 నెలలు గడువు

**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 30:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ గడువు మరో మూడు నెలలు పొడిగించింది. అక్రమ, అనధికారిక లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకువచ్చింది. ఈ గడువు అక్టోబర్ 31తో ముగుస్తోంది. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఊహించినంత స్పందన లేకపోవటంతో ఎల్ఆర్ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. జనవరి 23 వరకూ అవకాశం కల్పిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం గడువును మరో 3 నెలలు పొడిగించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్‌ను ఈ ఏడాది ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఎల్ఆర్ఎస్ గడువు అక్టోబర్ 31న ముగియనుంది. అయితే ఎల్ఆర్ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం జనవరి 23, 2026 వరకు దరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చు. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటంతోనే ఎల్ఆర్ఎస్ గడువును ఏపీ ప్రభుత్వం పొడిగించినట్లు భావిస్తున్నారు.అనధికార లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించడం కోసం ఆంధ్రప్రదేశ్ ఆమోదం లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ నిబంధనలు, 2020 కింద దరఖాస్తులను సమర్పించడానికి మరో మూడు నెలలు గడువు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందని ఏపీ మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ గడువును 23.01.2026 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. మరోవైపు అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు నెలలో ఒఖీాని తిరిగి ప్రవేశపెట్టింది. 2014 - 2019 మధ్యకాలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేసింది. 2024 ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం .. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన లేఅవుట్లపై అధ్యయనం చేపట్టింది.ఈ క్రమంలోనే అక్రమ లేఅవుట్లు ఎక్కువగా ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం.. ఖజానాకు అదనపు ఆదాయాన్ని సేకరించడానికి ఒఖీాను తిరిగి ప్రారంభించింది. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ.. మున్సిపల్ కమిషనర్లు, పట్టణాభివృద్ధి అధికారులకు అక్రమ, అనధికార లేఅవుట్లను నియంత్రించాలని మార్గదర్శకాలను జారీ చేసింది.అక్రమ లేఅవుట్లను తొలగించాలని లేదా లేఅవుట్ల డెవలపర్లు ఒఖీా కింద దరఖాస్తులు చేసేలా ప్రోత్సహించాలని ఆదేశించింది. అయితే ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటంతో మరో మూడు నెలలు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. జనవరి 23వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854

# సప్తవర్ణ శోభితం

# శ్రీవారి పుష్పయాగం









